ఎన్నికలు
ఏవైనా..
గెలుపు
కాంగ్రెస్‌దే
2




నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 14, ఫిబ్రవరి 2026
పేజీలు:4

# వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలపై మూడు రంగుల జెండా!

- హస్తం హవా.. చిత్తయిన బీఆర్ఎస్
- వనపర్తిలో ఉనికి నిలుపుకున్న బిజెపి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 13:

**వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీలపై మూడు రంగుల జెండా** ఎగరనుంది. శుక్రవారం జరిగిన మునిసిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికల ఫలితాల్లో హస్తం దెబ్బకు కారు చిత్తయిపోయింది. డబుల్ ఇంజన్ సర్కార్ గా పిలువబడే బిజెపికి పెబ్బేర్ లో ఒక్క సీటు కూడా రాకపోగా వనపర్తిలో 33 వార్డుల్లో అభ్యర్థులు బరిలో నిలిస్తే రెండే రెండు సీట్లలో విజయం సాధించి ఉనికి కాపాడుకున్నారు. వనపర్తి మునిసిపాలిటీలో 33 వార్డులకు గాను కాంగ్రెస్ 22 స్థానాలు, బిఆర్ఎస్ 8, బిజెపి 2, సిపిఎం 1 స్థానం దక్కించుకోగా పెబ్బేరులో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ 7, బిఆర్ఎస్ 5 స్థానాల్లో విజయం సాధించి గట్టి పట్టు నిలుపుకున్నారు. వనపర్తి లో అధికార కాంగ్రెస్ పార్టీకి రెబెల్స్ బెడద అధికంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించడం గర్వకారణం. ఈసారి టికెట్ల కేటాయింపులో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు సమన్వయంతో ముందుకు సాగారు. ఎన్నికల ప్రచారంలో వారు ముగ్గురు గట్టిగా తిరిగి అభ్యర్థులను గెలిపించుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఈనెల 16న చైర్మన్ ల ఎంపికలు ఈ ముగ్గురు ఒకే నిర్ణయంతో ముందుకు సాగుతారో లేక విడివిడిగా తమ మద్దతుదారులను ప్రోత్సహిస్తారో వేచి చూడాలి.



# పామిరెడ్డిపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**-ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన.**

**-కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.**



పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

నాబార్డ్ సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు (పెద్దమందడి శాఖ) ఆధ్వర్యంలో శుక్రవారం పామిరెడ్డి పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, ఆన్‌లైన్ మోసాలపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పాల్గొన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు పెద్దమందడి శాఖ నిర్వాహకుడు (మేనేజర్) జ్ఞానేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు తెరవాలని, క్రమం తప్పకుండా పొదుపు చేసే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. పాత ఖాతాదారులు వెంటనే తమ ఆధార్, పాన్ కార్డు వంటి ధృవీకరణ పత్రాలను సమర్పించి కేవైసీ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. బ్యాంకు అందిస్తున్న టెలి బ్యాంకింగ్, ఏటీఎం, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి ఆధునిక డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనలలో చేరాలని సూచించారు. అలాగే వ్యవసాయ, ముద్ర, మహిళా సంఘాల రుణాలను సద్వినియోగం చేసుకుని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి నిర్వాహకుడు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ సేవలు వినియోగించే సమయంలో ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.
అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించి ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత గోప్య వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించకూడదన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ అధికారి గిరి, పామిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మంజుల, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, గ్రామ వనరుల సహాయకులు అరుణ, శారద, బ్యాంకు మిత్రుడు మల్లయ్యతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి కోడెల లలితగణేష్ ఘన విజయం

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 13:

కల్వకుర్తి మునిసిపాలిటీ ఎనిమిదో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కోడెల లలిత గణేష్ ప్రధాన పార్టీల అభ్యర్థుల అంచనాలను తలకిందులు చేస్తూ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి హైమావతి నరేష్ గౌడ్ పై 16 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ లలిత గణేష్ మాట్లాడుతూ వార్డు సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అమె తెలిపారు. కౌన్సిలర్ గెలుపుకు కృషిచేసిన వార్డు ఓటరు మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్‌దే

**రెండేళ్ల పాలనపై ఇది స్పష్టమైన ప్రజాతీర్పులి**

**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి**





కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 13:

ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్‌దేనని, రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన ప్రజాతీర్పు అని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి రికార్డు స్థాయిలో ఘన విజయం అందించిన ప్రజానీకానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఫలితాలపైలి
కల్వకుర్తిశాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయమని, తాజా మున్సిపల్ ఎన్ని కల ఫలితాలు రెండేళ్ల ఇందిరమ్మ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని ఎమ్మెల్యే గుర్తు చేశారు.
పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్ , జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, పంచాయితీ ఎన్నికలు -- ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ విజయం కొనసాగిందని
గ్రామీణ ప్రాంతాలే కాదు, పట్టణ ప్రజలు కూడా ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారని మున్సిపల్ ఫలితాలు రుజువు చేశాయన్నారు.
ఈ ఎన్నికలు రెండేళ్ల ప్రభుత్వ పనితీరుకు రిఫరెండమ్ అని నేను వ్యక్తిగతంగా ప్రకటించాను-- ఫలితాలు కూడా అదేవిధంగా ఉన్నాయని,పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమని కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రతిపక్షాల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వ పక్షాన నిలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీఎమ్మెల్యే .హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంపై అపార విశ్వాసం ఉంచి రికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన కల్వకుర్తి ప్రజానీకానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి .ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలోనూ ఇదే ప్రజాతీర్పు పునరావృతమవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



## 11 వ వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియ జేసిన శ్రీ వైద్యం గోపి ప్రియాంక - పవన్ కుమార్

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 13

సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 11 వార్డు తరపున పోటీ చేసిన నన్ను గెలిపించిన 11 వ వార్డు ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్రీ వైద్యం గోపి ప్రియాంక – పవన్ కుమార్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 11 వార్డు ప్రజలందరూ కలిసి నా వెంట ఉండి నడిపించి నాకు సహకరించినటువంటి మహిళలకు కార్యకర్తలకు చిన్నలకు పెద్దలకు నన్ను గెలిపించిన 11 వ వార్డ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు.

## ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 13




ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే భవిష్యత్తులో విద్య, ఉపాధి, పరిశోధన రంగాల్లో విస్తృత అవకాశాలు లభిస్తాయని, గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచంతో అనుసంధానం కావాలంటే ఇంగ్లీష్ భాషపై ప్రావీణ్యం అత్యవసరమని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బొలగాని రాములు పేర్కొన్నారు అన్నారు.
శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరోజిని నాయుడు జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆంగ్ల భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సరోజిని నాయుడు కేవలం కవయిత్రి మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారని వివరించారు. ఆమె ఆంగ్ల సాహిత్య కవిత్వం భారత సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసిందని తెలిపారు.
ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పోటీ పరీక్షల్లో విజయావకాశాలు మెరుగుపడతాయని ఆయన విశ్లేషించారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చెందితే వ్యక్తిగత మరియు వృత్తిపరమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,డాక్టర్ శాంతి కుమార్ రవీందర్ రెడ్డి, వాల్య నాయక్, దుర్గ భవాని, హిమబిందు, వెంకన్న, రజిత, శారద ,రాధిక, కిరణ్మయి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి చైర్మన్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

**13 స్థానాలతో హస్తం జోరు**

**05 స్థానాలతో వికసించిన కమలం**

**03 స్థానాలకే పరిమితమైన గులాబి పార్టీ**

**01 స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం**





**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 13:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను ఈ నెల 11వ తేదీన నిర్వహించిన ఎన్నికల పోలింగ్ లో అధిక మెజార్టీతో 13 స్థానాలు కైవసం చేసుకుని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. రెండవ స్థానంలో బిజెపి 05 స్థానాలను కైవసం చేసుకుంది. టిఆర్ఎస్ పార్టీ 03 స్థానాలతో సరిపెట్టుకుంది. కల్వకుర్తి మున్సిపాలిటీ 22 వార్డులలో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి 4వ వార్డు హుమ్లి హనుమ నాయక్,5వ వార్డు సంపతి కర్ణాకర్ రెడ్డి,6వ వార్డు రేణుక రాజశేఖర్,7వ వార్డు బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, 9వ వార్డు చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, 10వ వార్డు ఎజాస్, 15వ వార్డు జస్మిత చంద్రకాంత్ రెడ్డి, 16వ వార్డు పసుల లలిత సుధాకర్ రెడ్డి, 17వ వార్డు శాన్ వాజ్ ఖాన్,18 నజియా బేగం మక్బూల్, 20వ వార్డు చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి, 21వ వార్డు రామరాజు, 22వ వార్డు రాజేష్ కుమార్, బిజెపి పార్టీ నుండి 1వ వార్డు శ్రీరాములు, 2వ వార్డు రేణుక, 11వ వార్డు ఏనుగొండ రామకృష్ణ,12వ వార్డు గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి, 13వ వార్డు బోడ నరసింహ, టిఆర్ఎస్ నుండి 3వ వార్డు రాము నాయక్, 14వ వార్డు బావండ్ల మంజుల మధు, 19వ వార్డు ఎండి షాహిద్,8 వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ లు కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా విజయం సాధించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల నుండి పట్టణంలోని ప్రధాన వీధులలో బాణ సంచాలు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను రిటర్నింగ్ అధికారి అందజేశారు.



## 12 వ వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియ జేసిన పులిమామిడి మమత రాజు

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 13**

సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 12 వార్డు తరపున పోటీ చేసిన నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన 12 వ వార్డు ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులిమామిడి మమత పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారి తనయుడు పులి మామిడి మనోజ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలందరూ కలిసి భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ప్రజలు, అభిమానులు, మైనారిటీ సోదరులు మరియు పి ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## 18 వ వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియ జేసిన బిట్ల నికిత ప్రేమ్ కుమార్

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 13**



సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 18 వార్డు తరపున పోటీ చేసిన నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన 18 వ వార్డు ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ కుమార్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. యివార్డు ప్రజలందరూ కలిసి భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 18 వ వార్డు ప్రజలు, అభిమానులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కులాలు వేరు... లక్ష్యం ఒకటే!



## గ్రేటర్ ఎన్నికల్లో దళిత ఐక్యతకు నాచారం వేదిక

**నాచారం, ఫిబ్రవరి 13 (నేటి ఫోకస్ న్యూస్ ):** నాచారంలో దళిత నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. దళితుల్లో కులాలు వేర్వేరైనా దళితులంతా ఒక్కటేనని ఈ సమావేశంలో నాయకులు స్పష్టం చేశారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో దళితులమంతా ఏకమై ఒకతాటిపై పనిచేస్తామని తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా దళితుల ఐక్యత మరింత బలపడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఎస్సీ వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.

ముఖ్యంగా ఎస్సీ అభ్యర్థులకు టికెట్లు కేటాయించాలని ముఖ్య మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీల అధిష్ఠానాలను కోరారు. దళితులకు న్యాయం జరగకపోతే ఐక్య ఉద్యమానికి సిద్ధమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ సమావేశంలో మల్లెల నర్సింగ రావు, గౌడల్లి రామకృష్ణ, కేశవులు, ఎమ్మార్పీఎస్ అంజన్న, ఏర్పుల నర్సింగ రావు, హరిబాబు, నాగరాజు, యాకస్వామి, రాజు, సంతోష్, మహేందర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 13:** కల్వకుర్తి మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ఫలితాలలో పదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ ఒక్క ఓటుతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థికి 259, బీఆర్ఎస్ అభ్యర్థి తాహిర్ కు 258 ఓట్లు పడ్డాయి. మొదటిసారి ఓట్ల లెక్కింపు రెండు ఓట్లు మెజార్టీ రావడంతో రీకౌంటింగ్ చేయగా ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. 10 వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కౌన్సిలర్ ఎంపికైనట్లు ధృవీకరణ పత్రం అందజేశారు.

# భారీ మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 13:** కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ఫలితాలు ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు కాంగ్రెస్ హవా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 13 మంది విజయం సాధించారు.




20వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి 716 ఓట్లు పొంది, బిఆర్ఎస్ అభ్యర్థి ఎద్మ మంజుల భోజిరెడ్డి పై ఏకంగా 510 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.